జ్యోతి వెలిగించి పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, పంతం నానాజీ తదితరులు

సీబీఎస్ఈ సౌత్‌జోన్ స్కేటింగ్ పోటీలు ప్రారంభం

మసీదుసెంటర్(కాకినాడ): ఆటల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో ఆడాలని కాకినాడ నగర, గ్రామీణ ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, పంతం నానాజీ అన్నారు. గురువారం కాకినాడ వివేకానంద పార్కు స్కేటింగ్ రింక్‌లో లిటిల్ ఉఫ్స్ స్కూల్ ఆధ్వర్యంలో సీబీఎస్ఈ సౌత్‌జోన్ స్కేటింగ్ పోటీలను వారు ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్‌లలోని 1,500 సీబీఎస్ఈ పాఠశాలల నుంచి 3,232 మంది బాలబాలికలు ఈ పోటీలో పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 26 వరకు ఈ పోటీలు జరుగుతాయన్నారు.. స్కూల్ ఛైర్మన్ జీకేవీవీ నాగేశ్వరరావు, అకడమిక్ డైరెక్టర్లు జి.రాధాలక్ష్మి, జి.సుభాష్, ప్రిన్సిపల్ ఎల్.ప్రకాష్‌భాను, జిల్లా స్కేటింగ్ సంఘ అధ్యక్షుడు రాజగోపాల్, అబ్జర్వర్ ఎల్.వెంకటరమణ క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లు పాల్గొన్నారు.

పారా క్రీడల్లో పతకాల పంట

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏలూరు జిల్లా ఆగిరిపల్లి హీల్ ప్యారడైజ్ పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి పారా స్పోర్ట్స్ మీట్‌లో కాకినాడ జిల్లాకు చెందిన దివ్యాంగ విద్యార్థులు విశేష ప్రతిభ చూపారు. వివిధ క్రీడాంశాల్లో ఏడు బంగారు, నాలుగు రజతం, పది కాంస్య పతకాలను సాధించి సత్తా చాటారు. కాజులూరు మండలం నుంచి నలుగురు, పెదపూడి మండలం నుంచి ఇద్దరు, కాకినాడ అర్బన్, కాకినాడ గ్రామీణం, ప్రత్తిపాడు మండలాల నుంచి ఒక్కొక్కరు చొప్పున విజేతలుగా నిలిచారు. వీరంతా గురువారం జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేశ్ ఆధ్వర్యంలో కలెక్టర్ హరేంధిరప్రసాద్‌ను కలిశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో 21 పతకాలు సాధించడం గొప్ప విషయమని కలెక్టర్ వారిని అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులోనూ జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. సమగ్రశిక్షా ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ వీవీవీ సత్యనారాయణ, సహిత విద్యా సమన్వయకర్త పి.గిరిప్రసాద్, కోచ్ జయప్రకాశ్, కుమార్‌రాజు, కల్పనాదేవి, వై.వెంకట్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజేతలతో కలెక్టర్ హరేంధిరప్రసాద్, అధికారులు

అవగాహన సదస్సుకు పట్టు రైతుల గైర్హాజరు

▲ సమస్యలు పరిష్కరించకపోవడంపై నిరసన

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: చేబ్రోలు రైతు సేవాకేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు పట్టు రైతులు హాజరుకాలేదు. పట్టు పురుగుల పెంపకంలో నాణ్యమైన, అధిక దిగుబడులు సాధించేందుకు చేపట్టాల్సిన చర్యలు వివరించేందుకు ఉదయం 11 గంటల నుంచి సదస్సు ఏర్పాటు చేశారు. రైతులకోసం పట్టు పరిశ్రమ జిల్లా అధికారిణి గీతారాణి, శాస్త్రవేత్తలు, చేబ్రోలు పరిశ్రమ కేంద్రం సిబ్బంది నిరీక్షించారు. తమ సమస్యలు పరిష్కరించకుండా సదస్సులు ఏర్పాటు చేయడం దేనికని ప్రశ్నిస్తూ రైతులు సామూహికంగా సదస్సును బహిష్కరించారు. వారు స్థానికంగా సమావేశమైన ప్రాంతానికే శాస్త్రవేత్తలు డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ వర్షిత వెళ్లి పిలిచినా రాలేదు. దీర్ఘకాలంగా ప్రోత్సాహకాలు చెల్లించకపోవడం, అవసరమైన మేర ఎరువులు సరఫరా చేయకపోవడం, ఇతర సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని పేర్కొంటూ వాపోయారు. దీంతో తుని మండలం దొండవాక గ్రామానికి సదస్సును మార్పుచేశారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	16,000
పాతకాయ: గండేరా	24,000
గటగట	22,000
కొత్తకాయ: గండేరా	23,000
గటగట	21,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-15,500
కొత్త (పచ్చి) కాయ	15,000-16,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	145-00
రిటైల్ లైవ్	172-00
డ్రెస్డ్	267-00
స్కిన్‌లెస్	301-00

విలువలతో జీవించిన వ్యక్తి ముద్రగడ : మంద కృష్ణమాదిగ

కిర్లంపూడి: ముద్రగడ కుమారులను పరామర్శిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణ మాదిగ

కిర్లంపూడి, న్యూస్‌టుడే: సామాజిక ఉద్యమకారుల్లో ముద్రగడ పద్మనాభం చరిత్రలో ఆదర్శమూర్తిగా నిలుస్తారని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. కిర్లంపూడిలో ముద్రగడ సతీమణి పద్మావతి, కుమారులు బాలు, గిరిబాబును గురువారం ఆయన పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ముద్రగడతో ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజాఉద్యమాల్లో ఉన్నవారు ముద్రగడలా విలువలతో కూడిన జీవనం సాగించాలన్నారు. రాష్ట్ర, జిల్లాకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు. కిర్లంపూడిలో ముద్రగడ కుటుంబసభ్యులను మాజీ ఎంపీ మాగంటి బాబు పరామర్శించారు. పంతం కొండలరావు, అద్దేపల్లి శ్రీధర్, పోతుల విశ్వం, తోట రామకృష్ణ తదితరులు ముద్రగడ కుటుంబసభ్యులను పరామర్శించారు.

రైల్లో చోరీకి పాల్పడుతున్న నిందితుడి అరెస్టు

తుని: మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రైల్లో చోరీలకు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసి రూ.2.20 లక్షలత విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు జీఆర్పీ ఎస్సై సత్తిబాబు తెలిపారు. బొబ్బిలి సమీపంలోని కోమటిపల్లికి చెందిన బి.శంకరరావు గత నెలలో రాత్రివేళ రైల్లో ప్రయాణిస్తూ నర్సీపట్నం, అన్నవరం ఇతర స్టేషన్ల పరిధిలో చోరీలు చేశాడన్నారు. ప్రయాణికుల ఫిర్యాదులపై దర్యాప్తు చేసి, శంకరరావును 1వ నంబరు ప్లాట్‌ఫామ్‌పై గురువారం అరెస్టు చేశామన్నారు. నిందితుడి నుంచి 12 గ్రాముల బంగారు వస్తువులు, ఏడు సెల్‌ఫోన్లు, రూ. వెయ్యి నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసులు త్వరితగతిన ఛేదించడంలో కృషిచేసిన జీఆర్పీ హెచ్‌సీ శ్రీనివాస్,కానిస్టేబుళ్లు శివ సురేష్, శ్రీను, ప్రదీప్, ఆర్పీఎఫ్ ఎస్సై వరప్రసాద్, హెచ్‌సీ ప్రసాద్‌లను రైల్వే డీఎస్పీ ప్రమోద్, సీఐ శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా

ROSARB, ప్రాంతీయ కార్యాలయం (రాజమండ్రి)
5వ అంతస్తు, 36-7-14, కండూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి - 533102, ఆంధ్రప్రదేశ్, ఇండియా.
ఫోన్ : 0883-2490506, ఇమెయిల్ : sarrjy@bankofbaroda.com

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన

అనుబంధం IV-A (రూల్ 6(2) & 8(6) చూడగలరు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6(2) & 8(6) నిబంధనతో చదువబడే విధంగా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింది స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకం ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా బుణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్‌డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతాలు యొక్క మొత్తములు వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో" మరియు "ఏదైతే ఉన్నదో అదే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును.

బుణగ్రహీత/లు / తనఖాదారు / హామీదారు/లు / తనఖా చేసిన ఆస్తులు, బకాయిలు / రిజర్వు ధర /ఈ-వేలం తేది & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం మొదలగు వివరములు దిగువ తెలుపబడినవి.

1 **బుణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ గుత్తుల వీర వెంకట సత్యనారాయణ** (బుణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) తండ్రి : అన్నవరం, 2-35, రెడ్డివారిపాలెం, పసుపల్లి - 533 228, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్. **ఖాతా నెం. 06070500007108**
మొత్తం బకాయి : రూ. 1,42,27,025.48 పై (ది. 21.04.2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
స్థిరాస్తి వివరములు : కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పి. నాయకంపల్లి రోడ్డు, భీమేశ్వర అవెన్యూస్ మరియు జ్యోతిర్మయి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సమీపంలో ఉన్న సర్వే నెం. 3/3సి4లో ఎకరా 0.08 సెంట్లు మరియు సర్వే నెం. 3/4సి6లో ఎకరా 0.43 సెంట్లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. (ఇది వ్యవసాయేతర వినియోగం కోసం మార్చబడింది). సరిహద్దులు: ఉత్తరం : ఐ. వెంకటరమణ గారి భూమి; దక్షిణం : సి. హెచ్. వీరబాబు గారి భూమి; తూర్పు : ఐ. శ్రీనివాసులు గారి భూమి; పడమర : బండి దారి. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 39,60,000/- ధరావత్తు : రూ. 3,96,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 15,000/-

2 **బుణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ జలదని వెంకట తేజ,** తండ్రి : వెంకటేశ్వర్లు (బుణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) 5-77, ఉండ్రాజవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534216. **ఖాతా నెం. 06070500007148**
మొత్తం బకాయి : రూ. 1,26,45,288.09 పై (ది. 21.04.2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
స్థిరాస్తి వివరములు : కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం - గుడివాడ రోడ్డు సమీపంలో, పెద్దాపురం ఆర్.ఎస్.నెం. 2-2-16/2 (0.20 సెంట్లు) 2-2-16/2ఎ2 (0.30 సెంట్లు) మొత్తం ఎకరా 0.50 సెంట్లు విస్తీర్ణంలోని ఉన్న ఖాళీ స్థలం (ఈ ఆస్తి వ్యవసాయేతర ప్రయోజనంగా మార్చబడింది) హద్దులు : ఉత్తరం : బి. సుబ్బాయమ్మ & కె. రాములు గార్ల భూమి, దక్షిణం: పి వీరభద్రరావు గారి భూమి; తూర్పు : మహారాణి ధర్మ సత్రం భూమి; పడమర : రైతు వారి పుంత దారి. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 19,80,000/- ధరావత్తు : రూ. 1,98,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 10,000/-

3 **బుణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ కర్రి రామారావు** తండ్రి : వీరభద్రరావు (బుణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) 2-51/2, కర్రి వారి వీధి, శంఖవరం గ్రామం, శంఖవరం మండలం, కాకినాడ జిల్లా - 533446.
ఖాతా నెం. 06070500008191
మొత్తం బకాయి : రూ. 1,42,76,589.43 పై (ది. 21.04.2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
స్థిరాస్తి వివరములు : కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం - గుడివాడ రోడ్డు సమీపంలోని పెద్దాపురంలో, ఆర్.ఎస్. నెం. 247/2ఎ వద్ద ఎకరా 0.52 సెంట్లు విస్తీర్ణం కలిగిన ఖాళీ స్థలం (ఇది వ్యవసాయేతర వినియోగం కోసం మార్చబడింది). దీని సరిహద్దులు: ఉత్తరం : ఉమ్మడి దారి; దక్షిణం : ఆర్.ఎస్. నెం. 246/1లో డి. రామబాబు మరియు ఇతరులకు చెందిన ఎకరా 0.48 సెంట్లు భూమి; తూర్పు : ఎం. విశ్వనాథం గారి భూమి; పడమర : వి. పద్మరాజు మరియు ఎం. వీరగణేష్ గార్ల భూమి. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 15,30,000/- ధరావత్తు : రూ. 1,53,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 10,000/-

4 **బుణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ మావిరెడ్డి దుర్గాప్రసాద్,** తండ్రి : కృష్ణారావు (బుణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) 4-158, గంగమ్మ మల్లి వీధి, వడిశలేరు, రంగంపేట మండలం, తూర్పు గోదావరి - 533 294, ఆంధ్రప్రదేశ్.
ఖాతా నెం. 06070500007109
మొత్తం బకాయి : రూ. 1,42,56,773.60 పై (ది. 21.04.2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
స్థిరాస్తి వివరములు : కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం పరిధిలోని పి. నాయకంపల్లి రోడ్డులోని భీమేశ్వర అవెన్యూస్ మరియు జ్యోతిర్మయి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సమీపంలో ఆర్.ఎస్. నెం. 3/3సి2బి నందు ఎకరా 0.08 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం. 3/4సి4బి నందు ఎకరా 0.43 సెంట్లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. (ఇది వ్యవసాయేతర వినియోగం కోసం మార్చబడింది). సరిహద్దులు: ఉత్తరం : వై. కృష్ణ గారి భూమి; దక్షిణం : బి. శ్రీను గారి భూమి; తూర్పు : ఐ. శ్రీనివాస్ గారి భూమి; పడమర : బండి దారి. స్థలం యొక్క మొత్తం విస్తీర్ణం ఎకరా 0.51 సెంట్లు. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 39,60,000/- ధరావత్తు : రూ. 3,96,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 15,000/-

5 **బుణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ మోటుపల్లి వీర గణేష్,** తండ్రి : సత్యనారాయణ (బుణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) డి.నెం. 1-180, శ్రీనివాస నగర్, మారీడుబాక గ్రామం, మండపేట మండలం, కోనసీమ జిల్లా - 533436.
ఖాతా నెం. 06070500008272
మొత్తం బకాయి : రూ. 1,44,50,257.39 పై (ది. 21.04.2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
2) శ్రీ కర్రి సూర్యనారాయణ, తండ్రి : శ్రీ రాఘవ (బుణగ్రహీత) 1-57, పోస్టాఫీస్ వీధి, పి. వేమవరం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా - 533440. **ఖాతా నెం. 06070500008274**
మొత్తం బకాయి : రూ. 1,44,30,296.64 పై (ది. 21.04.2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
స్థిరాస్తి వివరములు : కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం - గుడివాడ రోడ్డు సమీపంలోని ఆర్.ఎస్.నెం. 247/2ఎ వద్ద గల ఎకరా 1.00 సెంట్లు విస్తీర్ణం కలిగిన ఖాళీ స్థలం (ఇది వ్యవసాయేతర వినియోగం కోసం మార్చబడింది). సరిహద్దులు: ఉత్తరం : ఉమ్మడి దారి; దక్షిణం : ఇతరుల భూమి; తూర్పు : కె. రామారావు గారి భూమి; పడమర : వి. పద్మరాజు గారి భూమి. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 29,25,000/- ధరావత్తు : రూ. 2,93,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 15,000/-

6 **బుణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ పలని వీరభద్రరావు,** తండ్రి : విశ్వనాథం (లేటు) (బుణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) # 4-307, బసవేశ్వర గుడి వీధి, గొర్రిపూడి, కరప మండలం, తూర్పు గోదావరి - 533468, ఎ.పి.
ఖాతా నెం. 06070500007145
మొత్తం బకాయి : రూ. 1,26,47,337.76 పై (ది. 21.04.2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
2) శ్రీ నురుకుర్తి గోవిందు తండ్రి : దేవనంద, (బుణగ్రహీత) 14-2-7/48, గుబ్బాలవారి వీధి, రామచంద్రాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533255. **ఖాతా నెం. 06070500013459**
మొత్తం బకాయి : రూ. 1,41,99,777.15 పై (ది. 21.04.2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
స్థిరాస్తి వివరములు : ఐటమ్ 1: కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం పట్టణంలోని వివేకానంద మున్సిపల్ ప్రాథమిక పాఠశాల సమీపంలో ఆర్.ఎస్.నెం. 2-2-16/2ఎ1 వద్ద ఎకరా 0.30 సెంట్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం (ఇది వ్యవసాయేతర వినియోగం కోసం మార్చబడింది). సరిహద్దులు: ఉత్తరం : గారపాటి వారి భూమి; దక్షిణం : కె. రాములు గారి భూమి; తూర్పు : జి. మహాలక్ష్మి గారి భూమి; పడమర : పుంత.
ఐటమ్ 2: కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం పట్టణంలోని వివేకానంద మున్సిపల్ ప్రాథమిక పాఠశాల సమీపంలో, ఆర్.ఎస్.నెం. 2-2-16/2ఎ1 వద్ద ఎకరా 0.20 సెంట్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం (ఇది వ్యవసాయేతర వినియోగం కోసం మార్చబడింది). సరిహద్దులు: ఉత్తరం : జె. వెంకట తేజ గారి భూమి; దక్షిణం : ఇతరుల భూమి; తూర్పు : మహారాణి ధర్మ సత్రం భూమి; పడమర : పుంత. ఈ స్థలం యొక్క మొత్తం విస్తీర్ణం ఎకరా 0.50 సెంట్లు. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 19,80,000/- ధరావత్తు : రూ. 1,98,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 10,000/-

7 **బుణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ పోతుల గోవిందు,** తండ్రి : చక్రం, (బుణగ్రహీత) 1-62, గొల్లప్రోలు, కాకినాడ జిల్లా - 533445. **ఖాతా నెం. 06070500010885. శ్రీ మర్రి పుల్లయ్య** (హామీదారు మరియు ఆస్తికి యజమాని) 28-4-19/1, ఆదూరి వారి వీధి, కాకినాడ - 533001.
మొత్తం బకాయి : రూ. 1,18,98,655.41 పై (ది. 21.04.2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
స్థిరాస్తి వివరములు : కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, వాలు తిమ్మాపురం గ్రామం & పంచాయతీ పరిధిలోని సూరంపాలెం రోడ్డుకు సమీపంలో ఆర్.ఎస్.నెం. 93/1బి1లో ఉన్న ఎకరా 1.00 సెంట్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం (ఇది వ్యవసాయేతర వినియోగం కోసం మార్చబడింది). సరిహద్దులు : ఉత్తరం : ఇతరుల భూమి; దక్షిణం : వై. గోవిందు గారి భూమి; తూర్పు : ఎ. సింహాద్రి గారి భూమి; పడమర : ఎ. సింహాద్రి గారి భూమి. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 48,60,000/- ధరావత్తు : రూ. 4,86,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 15,000/-

8 **బుణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ రుద్రారపు భాస్కర వీర వెంకట సుబ్బారావు,** తండ్రి : రుద్రారపు సత్యనారాయణ, (బుణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) 19-1-363/1, లెక్చరర్స్ కాలనీ, పెద్దాపురం, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 533437. **ఖాతా నెం. 06070500007062.**
మొత్తం బకాయి : రూ. 1,42,33,889.58 పై (ది. 21.04.2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
2) శ్రీమతి రుద్రారపు నాగలక్ష్మి, భర్త : రుద్రారపు భాస్కర వీర వెంకట సుబ్బారావు (బుణగ్రహీత & ఆస్తికి యజమాని) 19-1-363/1, లెక్చరర్స్ కాలనీ, పెద్దాపురం, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 533437. **ఖాతా నెం. 06070500007085**
మొత్తం బకాయి : రూ. 1,42,33,889.58 పై (ది. 21.04.2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
3) చావా మణికంఠ స్వామి, తండ్రి : వీరబాబు, (బుణగ్రహీత) డి.నెం. 5-30, నాగూరు వీధి, వడిశలూరు, రంగంపేట, తూర్పు గోదావరి, ఎ.పి. - 533294. **ఖాతా నెం. 06070500007096**
మొత్తం బకాయి : రూ. 90,29,770/- (ది. 02.03.2024 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
స్థిరాస్తి వివరములు : కాకినాడ జిల్లా, పెద్దపురం, ముప్పన రామారావు కమ్యూనిటీ హాల్ దగ్గర, సమీప డోర్ నెం. 12-6-127, భాస్కర కాలనీ, ఆర్.ఎస్.నెం. 167/5బి వద్ద ఎకరా 1.50 సెంట్లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. (వ్యవసాయేతర ప్రయోజనంగా మార్చబడింది) హద్దులు : ఉత్తరం : షేక్ రఫీ & ఇతరుల భూమి; దక్షిణం: పి. సత్యనారాయణ & ఇతరుల భూమి; తూర్పు: భాస్కర్ కాలనీలో రోడ్డు & ఇళ్ళు; పడమర : ఎ.ఎస్. సింహాచలం గారి భూమి, ప్రస్తుత యర్రాస్ భూమి. తనఖాదారులు : 1. శ్రీ రుద్రరపు భాస్కర వీర వెంకట సుబ్బారావు, తండ్రి : రుద్రరపు సత్యనారాయణ, 2.శ్రీమతి రుద్రారపు నాగ లక్ష్మి, భర్త : రుద్రారపు భాస్కర వీర వెంకట సుబ్బారావు. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 3,25,00,000/- ధరావత్తు : రూ. 32,50,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 30,000/-

9 **బుణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ యెండ్రు పల్లయ్య,** (బుణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) తండ్రి : జోగారావు, డి.నెం. 2-11, కుమ్మర వీధి, వేట్లపాలెం, సామర్లకోట - 533434. **ఖాతా నెం. 06070500010883**
మొత్తం బకాయి : రూ. 1,36,19,473.23 పై (ది. 21.04.2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
2) శ్రీ గున్నాబత్తుల స్వామి (బుణగ్రహీత) తండ్రి : యేసుబాబు, 1-230, మెయిన్ రోడ్డు, చంద్రం పాలెం, పవర, సామర్లకోట మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533450. **ఖాతా నెం. 06070500010884**
మొత్తం బకాయి : రూ. 1,36,13,332.02 పై (ది. 21.04.2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
స్థిరాస్తి వివరములు : కాకినాడ జిల్లా, పెద్దాపురం, గుడివాడ గ్రామం సమీపంలోని పెద్దాపురం గ్రామంలో, ఆర్.ఎస్.నెం. 433/2-ఎ వద్ద ఎకరా 1.29 సెంట్లు విస్తీర్ణం కలిగిన ఖాళీ స్థలం (ఇది వ్యవసాయేతర వినియోగం కోసం మార్చబడింది); సరిహద్దులు: ఉత్తరం : వి. బసవన్న గారి భూమి; దక్షిణం : కె. సాయిబాబు గారి భూమి; తూర్పు : ప్రభుత్వ కాలువ రోడ్డు; పడమర : కె. సాయిబాబు గారి భూమి. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 37,80,000/- ధరావత్తు : రూ. 3,78,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 15,000/-

10 **బుణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ ఉప్పలపాటి బసవన్న** (బుణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) తండ్రి : లక్ష్మణరావు, డి.నెం. 5-147/1, సొసైటి వీధి, వడిశలేరు, రంగంపేట, తూర్పు గోదావరి జిల్లా - 533294.
ఖాతా నెం. 20340500008433
మొత్తం బకాయి : రూ. 2,35,52,336.12 పై (ది. 26.02.2024 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
2) శ్రీ పోలిశెట్టి శ్రీనివాస్ (బుణగ్రహీత) తండ్రి : కళావతి, డి.నెం. 14-44-19/2, ఉంగరాలవారి వీధి, రామారావుపేట, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా - 534101. **ఖాతా నెం. 20340500009103**
మొత్తం బకాయి : రూ. 3,00,56,724.13 పై (ది. 07.05.2024 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
స్థిరాస్తి వివరములు : పెద్దాపురం మున్సిపాలిటీ, పెద్దాపురం మండలం, పెద్దాపురం సబ్‌డివిజన్, పెద్దాపురం మున్సిపాలిటీ వద్ద ఆర్.ఎస్.నెం. 1/2ఎ1 వద్ద ఎకరా 1.945 సెంట్లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలం (వ్యవసాయేతర ప్రయోజనంగా మార్చబడింది) సరిహద్దులు : తూర్పు : జగన్నా తిమ్మాపురం పొలిమేర; దక్షిణం: ఉమ్మడి మార్గం; తూర్పు: జి. పాపారావు గారి భూమి; పడమర : జి. చిట్టబ్బాయి & నూకరాజు గార్ల భూమి. **స్వాధీనం యొక్క స్థితి : భౌతికం**
రిజర్వు ధర : రూ. 56,70,000/- ధరావత్తు : రూ. 5,67,000/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 15,000/-

11 **బుణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ యర్రా కృష్ణ,** (బుణగ్రహీత మరియు ఆస్తికి యజమాని) 9-57, సాయి బాబా గుడి దద్దర, వడిశలేరు, రంగంపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533294.
ఖాతా నెం. 06070500006354
మొత్తం బకాయి : రూ. 1,19,34,041.33 పై (ది. 21.04.2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
2) శ్రీ పోటాబత్తుల దుర్గాప్రసాద్, (బుణగ్రహీత) తండ్రి : భీమేశ్వరరావు, డి.నెం. 1-323, మహిళా నగర్, నరేడుబాక, తూర్పు గోదావరి జిల్లా, ఎపి - 533308.
మొత్తం బకాయి : రూ. 70,90,968.26 పై (ది. 24.07.2023 నుండి వడ్డీ + లీగ